క్లుప్తంగా

వైద్యానికి ఆర్థిక సాయం



ఆర్థిక సహాయం అందిస్తున్న క్షత్రియ సంఘ సభ్యులు

పాలకొల్లు సెంట్రల్: అల్లూరి సీతారామరాజు క్షత్రియ సేవా సమితి అనారోగ్య బాధితులకు ఆర్థిక సాయం అందించారు. సోమవారం స్థానిక సంఘ భవనంలో నలుగురు క్షత్రియ రోగులకు ఒక్కొక్కరికీ రూ.5 వేలు చొప్పున నగదు అందజేశారు. సంఘ అధ్యక్షులు చేకూరి సూరిబాబు, సెక్రెటరీ కేఎస్‌పీఎస్ వర్మ, సభ్యులు చెరుకూరి సత్యనారాయణరాజు, పెనుమత్స బుద్దరాజు, దండు బంగార్రాజు పాల్గొన్నారు.

జల జీవన్ ప్రాజెక్టు కార్యాచరణ పరిశీలన



పాజెక్టు కార్యాచరణను పరిశీలిస్తున్న కేంద్ర నోడల్ అధికారి చిన్మాయ్, కలెక్టరు నాగరాణి

పెనుగొండ: జిల్లాలో కేంద్ర ప్రభుత్వం రూ.1400 కోట్లతో చేపట్టబోయే జలజీవన్ ప్రాజెక్టు కార్యాచరణను కేంద్ర బృంద నోడల్ అధికారి చిన్మాయ్ పుండిర్క్రా గోత్మరే, జిల్లా కలెక్టరు చదలవాడ నాగరాణి పరిశీలించారు. సోమవారం పెనుగొండ మండలం వడలిలో ఇప్పటికే తాగునీటి స్కీమ్ ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటిని పరిశీలించారు. నీటి సాంద్రత, మినరల్స్ పరీక్షలు చేయించి ఫలితాలను చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామాల్లో నీటిని సక్రమంగా సరఫరా చేయాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ కె.భీమేశ్వర్, ఎస్ఈ ఎస్ త్రినాథ్, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి కె.గంగాధర్‌రావు, వై దోసిర రెడ్డి, పీడీకే సీహెచ్ అప్పారావు, జి.గీతాబాయి పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



సమ్మర్ క్యాంపులో పాల్గొన్న చిన్నారులు

పాలకొల్లు సెంట్రల్: స్థానిక రైల్వే స్టేషన్ వద్ద హోదు య రుషలాయిమ్ కమ్యూనిటీ ఆవరణలో ఓ హెల్ హ సింహ చిల్డ్రన్ సమ్మర్ క్యాంపులో పాల్గొన్న విద్యార్థులకు న్యూట్రిషన్ ఫుడ్, ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశామని ఓ హెల్ హా సింహ సీనియర్ వలంటీర్ ఆకుల కృపాదేవి సోమవారం తెలిపారు. ప్రాచీన సాంప్రదాయాలను నేర్పించి, హైజీన్ శానిటేషన్ కోర్సుల్లో శిక్షణ ఇచ్చి ఉన్నతమైన ఇవ్రీత్ లాంగ్వేజ్ నేర్పడమే కాకుండా అనేక ఆటలు ఆడించామని చెప్పారు. ఈ క్యాంప్‌లో సుమారు 150 మంది పాల్గొన్నారని తెలిపారు. సంస్థ సీనియర్ వలంటీర్ యస్ నిత్యజీవ్ ఆధ్వర్యంలో క్యాంపు నిర్వహించామన్నారు.

యోగాతో ఒత్తిడి దూరం

నరసాపురం: ప్రతిరోజూ యోగా చేయడం ద్వారా ఒత్తిడి తగ్గించుకుని ఆరోగ్యంగా జీవించవచ్చని మున్సిపల్ కమిషనర్ ఎం అంజయ్య అన్నారు. సోమవారం కమిషనర్ యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా మున్సిపల్ ఆడిటోరియం వద్ద సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. యోగాపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం నెలరోజులపాటు యోగాంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. యోగా మనల్ని పూర్తి ఆరోగ్యవంతులను చేస్తుందని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నానో టెక్నాలజీపై సదస్సు



నానో టెక్నాలజీ పై మాట్లాడుతున్న వెంకటేష్

నరసాపురం రూరల్: నానో టెక్నాలజీ, విద్యుత్ ఇంజినీరింగ్ నానో మెటీరియల్స్ అనేవి విద్యుత్ ఇంజినీరింగ్ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి చాలా సహాయపడతాయని జేఎన్‌టీయూ కాకినాడకు చెందిన డాక్టర్ ఎస్ సుమతి, కో ఆర్డినేటర్ వై వెంకటేష్‌లు అన్నారు. నరసాపురం మండలం సీతారామపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కళాశాలలో సోమవారం నానోటెక్నాలజీ అప్లికేషన్స్ ఇన్ ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా సుమతి, వెంకటేష్‌లు మాట్లాడుతూ నానో టెక్నాలజీని పరిచయం చేస్తూ విద్యుత్ ఇంజినీరింగ్‌లో దాని ఉపయోగాలు అనే అంశంపై శాస్త్రీయంగా, పరిశోధనా దక్పోణంతో వివరించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కేవీ సత్యనారాయణ, ట్రెజరర్ కేవీ స్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ ఎన్ సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ గోపీచంద్, ట్రిబుల్ ఈ విభాగాధిపతి ఎ.నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మహిళను నిండా ముంచిన కూటమి సర్కార్

- 19 ఏళ్లు దాటిన మహిళలకు నెలకు రూ.1500 హామీ హుళక్కే!
- ఏడాది అయినా ఉలుకూపలుకూలేని వైనం



వేములదీవి ఈస్ట్‌లో వైఎస్సార్ ఆసరా లబ్ధిదారులకు చెక్కును అందిస్తున్న నాటి జెడ్పీ చైర్మన్ కవురు శ్రీనివాస్, నాటి ఎమ్మెల్యే ముదునూరి ప్రసాదరాజు (ఫైల్)

నరసాపురం: కూటమ సర్కార్ ఏడాది పాలనలో మహిళలనునిండా మోససం చేసింది. అధికారంలోకి రాగానే 19 ఏళ్ల దాటిన మహిళలకు ప్రతినెలా రూ.1500 చొప్పున వారి బ్యాంకు తాతాల్లోకి నేరుగా జమచేస్తామని కూటమి నాయకులు ఎన్నికల సమయంలో ఊదరగొట్టిరు. ఇంట్లో ఎంతమంది మహిళలు ఉంటే అంతమందికీ క్రమం తప్పకుండా నగదు జమచేస్తామని హామీలు గుపింపంచారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఏడాది అయ్యింది. 11 నెలలకు సంబంధించి మహిళలకు చెల్లించాల్సిన మొత్తం ఒక్కో మహిళలకు రూ.16,500లు కూటమి ప్రభుత్వం బాకీపడింది. నరసాపురం నియోజకవర్గంలో 19 ఏళ్ల దాటిన మహిళలు 75,500 మంది ఉన్నారు. అందులో పింఛన్ లబ్ధిదారులు పోను మిగలిన వారు 50 వేల మందిపైనే ఉన్నారు. వీరంతా కూటమి నేతల అబద్దపు హామీకి మోసపోయినట్టే. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణస్వీకారం చేసినరోజు నుంచి తమ బ్యాంకు ఖాతాల్లో సొమ్ములు ఎప్పుడు పడతయోనని మహిళలు ఎదురు చూస్తున్నారు. సూపర్ సిక్స్ హామీల మాదిరిగానే ఈ హామీని కూడా కూటమి సర్కార్ అటకెక్కింది. కూటమి నాయకుల దొంగ హామీలు నమ్మి మోసపోయామని మహిళలు వాపోతున్నారు.

మహిళలను మోసం చేయడం దారుణం



కూటమి పార్టీల నేతలు మహిళల ఓట్లు కోసం అనేక హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసి ఏడాదయింది. 19 ఏళ్ల నిండిన మహిళలకు తిరిగి వృద్ధాప్య పింఛన్ వచ్చేదాకా నెలకు రూ.1500 ఇస్తామని చెప్పారు. ఇప్పటి వరకూ ఆ హామీ ఊసేలేకుండా పోయింది. మాటిచ్చి మహిళలను మోసం చేయడం దారుణం. ఉచిత గ్యాస్ అన్నారు. 100లో 50 కుటుంబాలకు కూడా ఇవ్వడంలేదు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అన్నారు. మళ్లీ ఆగస్టు నుంచి అంటున్నారు. మహిళలకు ఇచ్చిన ఏ హామీ అమలు చేయడంలేదు.

– కావలి రామసీత, మున్సిపల్ కౌన్సిలర్

మామిడి పండ్ల అలంకరణలో క్షీరా రామలింగేశ్వరస్వామి



మామిడిపండ్ల అలంకరణలో క్షీరారామలింగేశ్వరస్వామి

పాలకొల్లు సెంట్రల్: పంచారామక్షేత్రం శ్రీ క్షీరారామలింగేశ్వరస్వామి ఆలయంలో స్వామివారిని మామిడి పండ్లతో అలంకరించారు. సోమవారం ఉదయం నుంచి స్వామివారికి అభిషేకాలు, అర్చనలు అమ్మవార్లకు కుంకుమ పూజలు చేశారు. మధ్యాహ్నం స్వామివారిని ప్రత్యేకంగా అలంకరణ చేశారు. రాత్రి స్వామివారికి పంచహారతులు ఇచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ముచ్చర్ల శ్రీనివాస్, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

ఉచిత బ్లడ్ గ్రూప్ నిర్ధారణ శిబిరం

యలమంచిలి: ఉచిత బ్లడ్ గ్రూప్ నిర్ధారణ శిబిరాన్ని మండలంలోని అబ్బిరాజుపాలెంలో సోమవారం నిర్వహించారు. ఈ శిబిరంలో 100 మందికి ఉచితంగా పరీక్షలు చేశారు. బ్లడ్ గ్రూప్ తెలియకపోవడం వల్ల చాలా మంది రక్తదానం చేయాలనే ఆలోచన ఉన్నా ముందుకు రావడం లేదని, ఈ నేపథ్యంలో ఈ శిబిరం ఏర్పాటు చేశామని చిరంజీవి యువత రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి టి.రామలింగేశ్వరరావు తెలిపారు.

ఉమెన్స్ కాలేజ్ వ్యవహారాలపై నేడు విచారణ

నరసాపురం: స్థానిక బీజీబీఎస్ మహిళా కళాశాలలో ఇటీవల ఆస్తుల అమ్మకాలు, పార్ట్ టైమ్ మహిళా లెక్చరర్లపై సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ నూలి శ్రీనివాస్ లైంగిక వేధింపులు చేస్తున్నారంటూ వచ్చిన ఆరోపణలపై విచారించేందుకు కాలేజియేట్ ఎడ్యుకేషన్ రీజినల్ డైరెక్టర్ పీవీ కృష్ణాజీ (రాజమండ్రి) మంగళవారం కళాశాలకు రానున్నారు. విచారణకు హాజరు కావాల్సిందిగా ఫిర్యాదుదారులకు కూడా ఆర్జీ సమాచారం ఇచ్చారు. ఆర్జీ విచారణకు సంబంధించి పట్టణంలో సర్వత్రా ఆశక్తి నెలకొంది.

వేసవి విజ్ఞాన శిబిరం

నరసాపురం: స్థానిక గ్రేడ్–1 శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిక్షణా తరగతులు ముగింపు దశకు చేరాయి. సోమవారం చిన్నారులకు కథల ప్రాముఖ్యతను తెలియజేశారు. పుస్తకాలు చదవడం ద్వారా కలిగే ప్రయోజనాలు వివరించారు. స్వచ్ఛ ఆంధ్రా, స్వర్ణాంధ్ర అంశంపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. 6వ తేదీతో ఈ శిబిరం ముగుస్తుందని లైబ్రేరియన్ కేజేఎస్ఎల్ కుమారి తెలిపారు.

నేడు పెనుగొండలో యోగాంధ్ర

పెనుగొండ: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా పెనుగొండలో మంగళవారం యోగాంధ్ర మెగా ఈవెంట్ నిర్వహించనున్నట్టు ఎంపీడీఓ టి.సూర్యనారాయణ మూర్తి తెలిపారు. ఉదయం 5.30 గంటల నుంచి వాసవీ కన్యక పరమేశ్వరి గోపురం వద్ద కార్యక్రమం నిర్వహిస్తామని, ప్రజా ప్రతినిధులు, అధికారులు, నాయకులంతా హాజరు కావాలని కోరారు.

రెండు నెలలుగా దొరకని ఉపాధి



వెంకట్రామపురంలో వినతి పత్రం అందిస్తున్న ఉపాధి కూలీలు

పెనుగొండ: మండలంలో ఉపాధి కూలీలకు పనులు సక్రమంగా దొరక్క ఉపాధి కూలీలు ఇబ్బందులు పడుతున్నారని వ్యవసాయ కార్మిక సంఘ మండల కార్యదర్శి షేక్ పాదుషా అన్నారు. సోమవారం వెంకట్రామపురంలో గ్రామ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. ఏప్రిల్, మే నెలల్లో వెంకట్రామపురంలో ఒక్కరోజు కూడా ఉపాధి పని చూపని దుస్థితి దాపురించిందన్నారు. ఈ నెల 1 నుంచి రెవెన్యూ డిపార్ట్‌మెంట్‌కు చెందిన వీఆర్‌ఏ బుంగా గణేష్ ద్వారా పనులు మొదలు పెట్టారని తెలిపారు. మునమర్రులోనూ నెలరోజుల ఆలస్యంగా పనులు మొదలు పెట్టారన్నారు. ఇప్పటి వరకు సిద్ధాంతంలో రెండు వారాలు మాత్రమే పనులు చూపారని తెలిపారు. ములపర్రు, మునమర్రు, తామరాడల్లో ఫీల్డ్ అసిస్టెంట్లు లేరన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు ఎస్ వెంకటేశ్వరరావు, కౌరు జగన్నాథం పాల్గొన్నారు.

నరసాపురంలో కానరాని స్వచ్ఛత



కోవెలగుడి వీధిలో రోడ్డుపై పేరుకపోయిన చెత్త



కనకదుర్గ గుడి వద్ద అధ్వానంగా ఉన్న డ్రెయిన్

- పారిశుధ్యం అధ్వానం
- మున్సిపాల్టీలో నిర్వహణ లోపం
- పట్టించుకోని అధికారులు

నరసాపురం: స్వచ్ఛ నరసాపురం మునిసిపాలిటీలో ప్రకటనలకే పరిమితమవుతోంది. సంపూర్ణ పారిశుద్ధ్య నిర్వహణకు అధికారులు పూర్తిగా నీళ్లొదిలారు. మునిసిపాలిటీలో పారిశుద్ధ్య నిర్వహణలో ప్రస్తుతం ఉన్న లోపాలను అధిగమించడానికి అధికారులు చేపడుతున్న చర్యలు శూన్యం. పట్టణంలో 48 వరకు ఉన్న మురికివాడల్లో పారిశుద్ధ్యం నిర్వహణ మరింత దిగజారింది. పట్టణంలో డ్రెయినేజీ వ్యవస్థ సవ్యంగా లేకపోవడం ఎక్కడి మురుగు అక్కడే నిలిచిపోతోంది. పొన్నపల్లి, మాధవాయిపాలెం, స్టేషన్‌పేట, నందమూరి కాలనీ, 22వ వార్డు కొత్తకాలనీ, గ్రేస్ నగర్, వైఎస్సార్ నగర్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి. 29వ వార్డు అరుంధతీ పేటలో ఎక్కడ చూసినా చెత్తా చెదారం దర్శనమిస్తోంది. దీంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.

ప్రకటనలకే పరిమితం!

స్వచ్ఛ భారత్ అంటూ ఓవైపు హడావుడి చేస్తున్నారు. కానీ స్థానిక మునిసిపాలిటీలో చెత్తసేకరణలో లోపాలు మాత్రం సరిద్దిడంలేదు. చెత్తసేకరణ విషయంలో లోపాలను సరిదిద్దితే పారిశుద్ధ్యం అంశంలో చాలా సమస్యలకు మోక్షం కలుగుతుందని మునిసిపల్ అధికారులు ఎప్పటి నుంచో అంగీకరిస్తూ వస్తున్నారు. దీనికి సాలీడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయడం ఒక్కటే మార్గమని చెప్పుకొస్తున్నారు. తడిచెత్త, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరిస్తామని, పారిశుద్ధ్య నిర్వహణలో కొత్త పంథాను తీసుకొస్తామని చెబుతున్నా అవన్నీ ఎప్పటికి కార్యరూపం దాలుస్తాయోననేది ప్రశ్నార్థకంగా మారింది. ప్రస్తుతం మునిసిపాలిటీలో శానిటరీ సెక్షన్‌లో 73 మంది పర్మినెంట్ వర్కర్లు, మరో 91 మంది కాంట్రాక్ట్ వర్కర్లు పని చేస్తున్నారు. పారిశుద్ధ్య నిర్వహణలో శానిటరీ అధికారుల నిర్లక్ష్యం కన్పిస్తోంది. ముఖ్యంగా శానిటరీ మేస్త్రిలు పని తీరు అధ్వానంగా ఉంది. తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించే విషయంలో ఇప్పటి వరకు ప్రజలకు సరైన రీతిలో అవగాహన కల్పించింది లేదు. నరసాపురంలో ఎక్కడా తడి, పొడి చెత్తలను వేర్వేరుగా సేకరించడంలేదు. డంపింగ్ యార్డ్ లేకపోవడంతో, చెత్తను ఇప్పటికీ గోదావరి గట్టునే పోస్తున్నారు. చెత్త నుంచి బయోగ్యాస్ ఉత్పత్తి, విద్యుత్ ఉత్పత్తి లాంటి పథకాలు ప్రకటనలే పరిమితమయ్యాయి.

నామమాత్రంగా సిల్ట్ తొలగింపు

వారం రోజుల క్రితం ప్రధాన డ్రెయిన్లలో సిల్ట్ తీసే పనులను అధికారులు చేపట్టారు. పనులు తూతూ మంత్రంగా నిర్వహించి మమ అనిపించారు. ప్రస్తుతం పట్టణంలో చాలా చోట్ల డ్రెయినేజీల్లో మురుగు నీరు ముందుకు పారడంలేదు. దీంతో మురుగునీరు రోడ్లపైకి చేరి దుర్గంధం వెదజల్లుతోంది. డ్రెయినేజీల్లో సిల్ట్ తీసి అక్కడే వదిలేయడంతో పరిస్థితి మరింత దిగజారింది.

చర్యలు తీసుకుంటాం



చెత్త సేకరణ విషయంలో నెలకొన్న లోపాలపై దృష్టిపెడతాం. శానిటరీ అధికారులు, సిబ్బందికి ఎప్పటికప్పుడు తగిన ఆదేశాలు ఇస్తున్నాం. అయినా కూడా లోపాలు కొనసాగుతున్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. దీనిపై పట్టిష్ట చర్యలు తీసుకుంటాం. నరసాపురం పట్టణంలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపట్టడానికి తగిన ఆదేశాలు ఇస్తాం.

– బర్రి శ్రీవెంకటరమణ, మున్సిపల్ చైర్‌పర్సన్

కూటమి ప్రభుత్వ మోసాలను ఎండగడదాం



యలమంచిలి : దొడ్డిపట్లలో వెన్నుపోటు దినం పోస్టర్ విడుదల చేసిన వైఎస్సార్ సీపీ నాయకులు

యలమంచిలి: కూటమి ప్రభుత్వ మోసాలను ఎండగట్టడానికి జగనన్న సైనికులు సిద్ధం కావాలని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉచ్చుల స్టాలిన్ బాబు పిలుపునిచ్చారు. ఈ నెల 4న నిర్వహించే వెన్నుపోటు దినం వాల్‌పోస్టర్‌ను సోమవారం దొడ్డిపట్ల గ్రామంలోని ఓదూరి భాస్కరరావు కార్యాలయం వద్ద పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన విడుదల చేశారు. వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ సమావేశంలో ఈనెల 4న అనుసరించాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఓదూరి భాస్కరరావు, ఇనుకొండ రవి కుమార్, పాత్తూరి రంగారాజు, ఓదూరి శ్రీనివాస్, కామిశెట్టి సాయిబాబు, ఇసుకపల్లి శ్రీధర్ వర్మ, శిరిగినీడి రామకృష్ణ, నిమ్మకాయల రామకృష్ణ, వీరా ఉమా శంకర్, కళ్యాణం గంగాధరరావు, గుడాల సురేష్, కుక్కల బాలచంద్రన్, రావూరి రామకృష్ణ, ఇనుకొండ చిన్న, నల్లి నరేష్ , కొల్లు మాధవ రావు, బొంతు వెంకట కర్ణారెడ్డి, గాడి దుర్గాప్రసాద్, కుక్కల రామకృష్ణ, సిర్రా నాగరాజు, పెచ్చెట్టి రాంబాబు, పోలుకొండ వెంకటేశ్వరావు, తోట సుబ్బారావు, పితాని శ్రీనివాస్, తోట శ్రీనివాస్, పితాని బాలాజీ, కడిమి బాలరాజు, మంద హరికుమార్, లంకే శ్రీనివాస్, పాలపర్తి సందీప్, లంకే దుర్గాప్రసాద్, చేగొండి దత్తు, నాగశ్వరరావు, పోలుకొండ ఏలీయా భక్తసింగ్, కడిమి శ్రీరామ్, కాంద్రేకుల బాబీ తదితరులు పాల్గొన్నారు.

వెన్నుపోటు దినం పోస్టర్ విడుదల

పెనుగొండ: చంద్రబాబు కల్లబొల్లి హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజలకు వెన్నుపోటు పొడిచారని పెనుగొండ ఎంపీపీ పూతినీడి వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం పెనుగొండ వైఎస్సార్ కూడలి వద్ద జూన్ 4న నిర్వహించే వెన్నుపోటు దినం పోస్టరును విడుదల చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు దంపనబోయిన బాబూరావు, నల్లిమిల్లి వేణుప్రతాప రెడ్డి (బాబీ రెడ్డి), పోడూరి రామయ్య, కొనుకు శ్రీనివాస రావు (జెంట్రీ), పలివెల శ్రీను, వెలగల శ్రీనివాసరెడ్డి, చిటికెన బాబీ, పెచ్చెట్టి జేమ్స్, మందులు, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

ఆచంట మండలంలో

వెన్నుపోటు దినోత్సవ పోస్టర్‌ను ఆచంటలో సోమవారం విడుదల చేశారు. వైఎస్సార్ సీపీ నాయకులు సుంకర సీతారామ్, జక్కంశెట్టి చంటి, ముత్యాల నాగేశ్వరరావు, కోట వెంకటేశ్వరరావు, రుద్ర ప్రసాద్, పెచ్చెట్టి సత్యనారాయణ, జక్కంశెట్టి శ్రీరాములు, అంబేడ్కర్‌లు పాల్గొన్నారు.

4న వెన్నుపోటు దినం

పెనుమంత్ర: ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను మరిపేదల సంక్షేమ పథకాలను రద్దు చేయడమే చంద్రబాబు ప్రభుత్వం పనిగా పెట్టు కుందని పెనుమంత్ర ఎంపీపీ కర్రి వెంకటనారాయణ రెడ్డి అన్నారు. జూన్ 4న కుటమి ప్రభుత్వ ప్రజా వెన్నుపోటు దినంగా పరిగణిస్తూ వైఎస్సార్ సీపీ నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తొలుత పెనుమంత్ర పాత పోలీస్ స్టేషన్ సెంటర్లో వైఎస్సార్ విగ్రహం వద్ద వెన్నుపోటు దినం పోస్టర్‌ను నాయకులు విడుదల చేశారు. అనంతరం గ్రామ కమిటీ అధ్యక్షులు తేతలి సుధీర్ రెడ్డి కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు గూడూరి దేవేంద్రుడు అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మండల మాజీ కన్వీనర్ కర్రి వేణుబాబు మాట్లాడుతూ జగనన్న ప్రభుత్వం తీసుకొచ్చిన రేషన్ పంపిణీ వ్యవస్థను కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. జిల్లా కార్యదర్శి సత్తి వెంకట రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం వైఎస్సార్ సీపీ మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు ,గ్రామ సర్పంచులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



పెనుగొండ : కూడలిలో పోస్టర్ విడుదల చేసిన నాయకులు



పెనుగొండ : ఆచంటలో పోస్టర్ విడుదల చేసిన నాయకులు



పెనుమంత్ర : పోస్టర్ విడుదల చేసిన ఎంపీపీ

వ్యాధుల నివారణలో ఆరోగ్య సిబ్బంది పాత్ర కీలకం



సిద్ధాంతంలో పోషకాహారం అందిస్తున్న కలెక్టరు నాగరాణి, వైద్యాధికారులు

పెనుగొండ: సామాజిక అంటువ్యాధుల నివారణలో ఆరోగ్య సిబ్బంది కీలక పాత్ర పోషిస్తున్నారని జిల్లా కలెక్టరు నాగరాణి అన్నారు. టీబీ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమాన్ని సిద్ధాంతంలో ఆమె ప్రారంభించారు. 25 మంది టీబీ రోగులను దత్తత తీసుకొని, వారికి పోషకాహారం అందించేందుకు రూ.75 వేలు చెక్కుతోపాటు, రోగులకు పోషకాహార కిట్లు పంపిణీ చేశారు. సుగర్, స్మోకర్స్ ఆల్కహాల్ సేవించేవారు 60 ఏళ్ల దాటిన వారందరూ టీడీ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. రెండు వారాల మించి దగ్గు, సాయంత్రం జ్వరం రావడం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే స్థానిక ఆరోగ్య సిబ్బందిని కలవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ నివారణ అధికారి భాను నాయక్, గ్రామ సర్పంచ్ చింతపల్లి గనిరాజు, తహసీల్దారు జి.అనితకుమారి, ఎంపీడీఓ టి.సూర్యనారాయణ మూర్తి, వైద్యాధికారులు, సూపర్ వైజర్లు, పంచాయతీ కార్యదర్శులు, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

14 డిమాండ్లతో ప్రభుత్వానికి వినతి

ఆకివీడు: ఈ నెల 5న విజయవాడలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిల్ మహాసభలు నిర్వహిస్తున్నట్టు సంఘ ఆకివీడు ఏరియా అధ్యక్షుడు జీ.చిట్టిబాబు, కోశాధికారి ఎం.సుందర్‌పాల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉద్యోగుల సమస్యల్ని చర్చించి, దీర్ఘకాలికంగా ఉన్న 14 సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంకు వినతిపత్రం అందజేస్తామన్నారు. సంఘ పరిధిలోని ఉద్యోగులంతా మహాసభలకు హాజరుకావాలని కార్యదర్శి ఎస్.ప్రకాష్‌బాబు కోరారు. సంఘటింతగా సమస్యలపై పోరాటాలు చేస్తేనే ఫలితాలు సాధ్యమన్నారు.

చౌక డిపో లేక ఇబ్బందులు

భీమవరం: ప్రతి నెలా ఇంటింటికి వచ్చే రేషన్ సరుకులకు కూటమి ప్రభుత్వం మంగళం పాడడంతో భీమవరం మునిసిపాలిటీలోని 29వ వార్డు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 29వ వార్డులో రేషన్ డిపో లేకపోవడంతో 30వ వార్డుకు వెళ్లి రేషన్ సరుకులు తెచ్చుకోవాల్సి వస్తోంది. ఈ నెల నుంచి చౌక డిపోల వద్దనే రేషన్ సరుకులు అందజేస్తున్నారు. అయితే 29వ వార్డు ప్రజలు 30వ వార్డులోని చౌక డిపో వద్ద సరుకులు తెచ్చుకోవల్సిరావడంతో సుమారు 2 కిలోమీటర్ల దూరం వెళ్లి బియ్యం మూటలు తెచ్చుకోవాలంటే వృద్ధులు, మహిళలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 29వ వార్డులో సచివాలయం లేకపోవడంతో 31వ వార్డు సచివాలయానికి వెళ్లాల్సివస్తున్నదని దీనిపై ప్రజాప్రతినిధులు, అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేకపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

రేషన్‌కు రెండో రోజూ తప్పని పాట్లు



కొడమంచిలిలో రేషన్ కోసం వేచి ఉన్న లబ్ధిదారులు

పెనుగొండ: రేషన్ పాట్లు పునరావృతమయ్యాయి. కూటమి ప్రభుత్వం ఎండీయూ వ్యవస్థను రద్దు చేసి పాత పద్ధతిలోనే షాపుల వద్ద రేషన్ పంపిణీ ప్రారంభించడంతో రెండో రోజూ లబ్ధిదారుల ఇబ్బందులు పడ్డారు. మొరాయిస్తున్న సర్వర్లు, షాపులు తీస్తామాగండి అంటూ నిర్వహకులు చెప్పే సమాధానాలతో లబ్ధిదారులు సోమవారం పెనుగొండ, ఆచంట మండలాల్లో రేషన్ షాపుల వద్ద బారులు తీరారు. పనులు మానుకొని మండుతున్న ఎండలో బియ్యం మూటలు మోసుకొంటూ అవస్థలు పడ్డారు. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా కుర్చీలు, నీడ ఏర్పాటు చేయాలని ఆదేశించామని ప్రభుత్వం చెప్పుకొంటున్నా కొన్ని ప్రాంతాల్లో అరుగులే దిక్కయ్యాయి. చెట్టు నీడలను ఆశ్రయించాల్సి వచ్చింది. ఉదయం 10 గంటలైనా కొన్ని ప్రాంతాల్లో షాపులు తెరవక పోవడంతో పని పోయిందని లబ్ధిదారులు వాపోయారు. ఇంటి వద్దకే రేషన్ వచ్చినపుడు ఇంటి వద్ద ఉన్న చిన్నారులు వేలి ముద్ర వేసినా రేషన్ వచ్చేదని, ఇపుడు మూటల మోసుకు రావడడానికి పెద్దల షాపుల వద్దకు వచ్చి వేచి ఉండాల్సి వస్తుందని వివరించారు. కొన్ని ప్రాంతాల్లో సర్వర్ నెమ్మదిగా పనిచేయడం, మొరాయించడం వంటి సమస్యలతో డీలర్లు కుస్తీ పట్లు పట్టారు. మెషీన్‌లో ఎర్రర్ అంటూ చూపిస్తుండడంతో రేషన్ డీలర్లు సైతం ఇబ్బందులు పడ్డారు. ఎండీయూ వాహనాల్లో పంపిణీతో సమయం వృథా అయ్యేది కాదని గుర్తుచేసుకున్నారు. పాత పద్ధతి ప్రవేశ పెట్టి కూటమి ప్రభుత్వం కార్డుదారులకు కష్టాలుకొని తెచ్చి పెట్టారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ ప్రభుత్వంలో మాదిరి ఇంటి వద్దకే రేషన్ ఉంటే ఈ బాధలు తప్పేవని కార్డుదారులు ప్రభుత్వం తీరుపై మండి పడుతున్నారు.